తైక్వాండో పోటీలు ప్రారంభం

పోటీ పడుతున్న క్రీడాకారులు

బెల్లంపల్లి, జూలై 20 : బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామంలో రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలు శనివారం ఆదిలాబాద్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరుగనున్న ఈ పోటీల్లో 33 జిల్లాల నుంచి 740 మంది క్రీడాకారులు, 100 మంది కోచ్‌లు పాల్గొన్నారు. అండర్-18, 21, 22 విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. ప్రతిభ చూపిన క్రీడాకారులు జార్ఖండ్ రాష్ట్రంలో ఈ నెల 27 నుంచి 31 వరకు జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నారని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఆదివారం ముగింపు, బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బెల్లంపల్లి, చెన్నూర్ ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గడ్డం వివేక్ హాజరుకానున్నారని తెలిపారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు ఉచిత భోజన వసతి కల్పించారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

దహెగాం/పెంచికల్‌పేట్, జూలై 20 : కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చిన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏడీఏ రాజుల నాయుడు తెలిపారు. 18 నుంచి 59 ఏండ్లలోపు వారు అర్హులని పేర్కొన్నారు. పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్‌లను సంబంధిత ఏఈవోలకు అందజేసి, నమోదు చేసుకోవాలని సూచించారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీయాలి

- మంచిర్యాల డీఈవో యాదయ్య
- ఆయా పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

హాజీపూర్, జూలై 20 : విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికితీయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉన్నదని మంచిర్యాల జిల్లా విద్యాధికారి యాదయ్య పేర్కొన్నారు. మండలంలోని దొనబండ జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లితండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడారు. పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన విద్యార్థుల నడవడికను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని సూచించారు. పరీక్షల్లో ఉత్తమ మార్కులు పొందేందుకు సహకరించాలని కోరారు. ప్రభుత్వం నుంచి అందుతున్న మధ్యాహ్న భోజనంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఆ తర్వాత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు హన్మండ్లుతో కలిసి, మొక్కలు నాటారు. విద్యార్థులు, వారి తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాండూర్ ఎంపీయూపీఎస్‌లో..

తాండూర్, జూలై 20 : తాండూర్ ఎంపీయూపీఎస్ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఎంపీడీవో పీ శ్రీనివాస్, ఎంఈవో వాసాల ప్రభాకర్ సమావేశం నిర్వహించారు. పలు సమస్యలపై విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించారు. అలాగే పాఠశాలకు ప్రహరీ, గేటు లేనందున అత్యవసరంగా రెండు రోజుల్లోగా గేటు ఏర్పాటు చేసేందుకు తీర్మానించారు. ఈ మేరకు ముందుగా ఎంపీడీవో, ఎంఈవో స్వయంగా విరాళాలు అందించి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నుంచి సేకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లలిత, కార్యదర్శి తపస్కుమార్, విద్యా కమిటీ చైర్మన్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ముత్యంపల్లి పాఠశాలలో..

కాసిపేట, జూలై 20 : ముత్యంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పాఠశాల ఇన్‌చార్జి పుష్పలత అధ్యక్షతన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని, పిల్లల నమోదు శాతం పెంచి, వంద శాతం హాజరయ్యేలా తల్లిదండ్రులు తోడ్పడాలని ఇన్‌చార్జి తెలిపారు. ఇంటి వద్ద పిల్లలు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండేలా, హోంవర్క్ చేస్తున్నారా లేదా అని తల్లిదండ్రులు చూడాలన్నారు. 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు ఇంగ్లిష్, తెలుగు, హిందీ స్పీడ్ రీడింగ్, పద్యకంఠస్తం, రాగయుక్తంగా నైపుణ్యాలను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించారు. దీంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భారతి, కమిటీ సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు బండ శాంకరి, కృష్ణ గోపాల్, జ్యోతి, మాధవీలత, తిరుపతి, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

హాజీపూర్ : విద్యార్థులతో డీఈవో యాదయ్య, ఉపాధ్యాయులు

సమస్యలపై నిలదీసిన తల్లిదండ్రులు

కన్నెపల్లి, జూలై 20 : కన్నెపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో సమస్యలపై ఉపాధ్యాయులను తల్లిదండ్రులు నిలదీశారు. పాఠశాల సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నదని మండిపడ్డారు. పాఠశాల చుట్టూ వరద నీరు చేరిందని, మూత్రశాలల నిర్మాణాలు పూర్తి కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వంటగది వద్ద నీరు నిలిచి ఉండడంతో నీటిలో నుంచే విద్యార్థులు నడిచి వస్తున్నారని, ఇంకుడు గుంత పూర్తికాకపోవడంతో ప్రమాదకరంగా ఉందన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మొక్కల రక్షణ అందరి బాధ్యత

నస్పూర్, జూలై 20 : మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా కలెక్టరేట్‌కు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా శనివారం అదనపు కలెక్టర్ మోతీలాల్‌తో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వన మహోత్సవంలో భాగంగా శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేసేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో కిషన్, డీపీవో వెంకటేశ్వర్‌రావు, జిల్లా సంక్షేమాధికారి చిన్నయ్య, ఆర్డీవో రాములు, మున్సిపల్ కమిషనర్ సతీశ్, తహసీల్దార్లు శ్రీనివాస్, రమేశ్, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ వేణు, వైస్ చైర్మన్ రజిత, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీ బాట

బెల్లంపల్లి/తాండూర్/కాసిపేట/పెంచికల్‌పేట్, జూలై 20 : జిల్లాలో అమ్మమాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమం కొనసాగుతున్నది. బెల్లంపల్లి పట్టణంలోని 65 డిప్ ఏరియా-2 అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం అక్షరభ్యాసం నిర్వహించారు. మూడేళ్ల బాలుడు ఆరియాద్ ఖాన్‌తో అక్షరాలు దిద్దించారు. అంగన్‌వాడీ టీచర్ కొంక పద్మావతి, ఆయా మంతెన ధనలక్ష్మి, చిన్నారుల తల్లిదండ్రులు, పిల్లలు, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు. తాండూర్ సెక్టార్‌లోని ఎన్టీఆర్ కాలనీ, కాసిపేట మండలంలోని చింతగూడ, పెంచికల్‌పేట్ మండలంలోని ఎల్కపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. తాండూర్‌లో సూపర్‌వైజర్ స్వరూపారాణి అంగన్‌వాడీ టీచర్ ఎం పావని, ఆయా సుజాత.., కాసిపేటలో సీఆర్పీ మంతెన రమేశ్, పాఠశాల హెచ్ఎం రమేశ్, అంగన్‌వాడీ టీచర్ పల్లవి, వీవో లీడర్లు గేడం సుజాత, మడావి శశికళ.., పెంచికల్‌పేట్‌లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హసీనా, అంగన్‌వాడీ టీచర్ శ్రీలత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట

దండేపల్లి, జూలై 20 : గిరిజనుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంచిర్యాల డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. గిరిజన కో-ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన కోట్నాక తిరుపతిని దండేపల్లి మండల కేంద్రంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్‌చంద్, మాజీ ఎంపీపీలు గడ్డం శ్రీనివాస్, జాబు కాంతారావు, మాజీ జడ్పీటీసీ గడ్డం నాగారాణి-త్రిమూర్తి, మాజీ ఎంపీటీసీలు ముత్యాల శ్రీనివాస్, నవీన్, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అక్కల వెంకటేశ్వర్లు, కంది సతీశ్‌కుమార్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మడేలయ్య బోనాలు

మంచిర్యాల అర్బన్, జూలై 20 : మంచిర్యాల పట్టణంలోని హమాలీవాడలో శ్రీ మడేలయ్య బోనాల పండుగ శనివారం రజక సంఘం ఆధ్వర్యంలో కనుల పండువగా నిర్వహించారు. హనుమాన్‌సాయి ఆలయం నుంచి డప్పుచప్పుళ్ల నడుమ మహిళలు బోనాలతో తరలివచ్చారు. స్వామివారికి నైవేద్యం సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. నల్లకొటమ్మ ట్రస్ట్ చైర్మన్, 13వ వార్డు కౌన్సిలర్ నల్ల శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కే పోశం, ఎన్ పోశం, మల్లయ్య, కుమార్, ధర్మయ్య, ఎన్ రమేశ్, కండె కృష్ణ, లింగమూర్తి, శ్రీనివాస్, ఎన్ సతీశ్, ఎదుల్ల రాజం, శేఖర్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురి రిమాండ్

లక్షెట్టిపేట, జూలై 20 : లక్షెట్టిపేట పట్టణంలో బోళ్ల వ్యాపారి శిశోద్యల ప్రతాప్ సింగ్(55) ఆత్మహత్య(ఈ నెల 17న)కు కారణమైన ముగ్గురు నిందితులను శనివారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ప్రతాప్ సింగ్‌కు మహ్మద్ కలీ, పెట్టం తిరుపతి స్వామి, ఎగ్గడి జగ్గన్న అధిక వడ్డీకి డబ్బు ఇచ్చి, జూదం ఆడించారు. అతడిని నష్టపర్చడంతో పాటు, డబ్బు ఇవ్వాలని వేధించారు. దీంతో వ్యాపారి ఆత్మహత్య చేసుకున్నట్లు సూసైడ్ నోట్ రాశాడు. దాని ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టి, ముగ్గురిపై కేసు నమోదు చేశారు. వారిని కోర్టులో హాజరుపర్చి, రిమాండ్‌కు తరలించారు. సూసైడ్ నోట్‌లో మరికొంత మంది పేర్లు కూడా ఉన్నాయని, వారిని కూడా విచారిస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

వ్యాయామ ఉపాధ్యాయుడి మృతి

ఎం రమేశ్(ఫైల్)

బెల్లంపల్లి/జైపూర్, జూలై 20 : పట్టణంలోని ఒకటో వార్డు కన్నాలబస్తీ మధునన్న నగర్‌కు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు మిట్టపల్లి రమేశ్ (55) శనివారం గుండెపోటుతో మృతిచెందాడు. మధ్యాహ్నం వాకింగ్ చేస్తున్న ఆయన, ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. కుటుంబసభ్యులు దవాఖానకు తీసుకెళ్లగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. భార్య పదేళ్ల క్రితం మృతి చెందగా, ఇద్దరు కొడుకులు, బిడ్డ ఉన్నారు. రమేశ్ ప్రస్తుతం ఇందారం జడ్పీ పాఠశాల పీఈటీగా పనిచేస్తున్నారు. పట్టణంలోని పీఈటీలు ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

గాంధారి జాతర పోస్టర్ విడుదల

వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న కమిటీ సభ్యులు

మందమర్రి, జూలై 20 : క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధి బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ ఆలయం వద్ద ఈ నెల 28న నిర్వహించే ఆషాఢ బోనాల జాతర వాల్ పోస్టర్‌ను శనివారం ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు విడుదల చేశారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కందుకూరి రాజన్న, సమ్మయ్య, భీమ సుధాకర్, అప్పాల కుమార్, మల్లేశ్, తిరుపతి పల్లె ఓదెలు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గురు పౌర్ణమి వేడుకలు ప్రారంభం

జైనూర్ జూలై, 20: జైనూర్ మండలంలోని పట్నాపూర్ సద్గురు పులాజీ బాబా ధ్యాన కేంద్రంలో శనివారం గురుపౌర్ణమి వేడుకలు ప్రారంభమయ్యాయి. పులాజీ బాబా సమాధి వద్ద ఆయన సతీమణి ఇంగ్లే దుర్పతాబాయి చేతుల మీదుగా పూజలు చేసి జెండా ఆవిష్కరించారు. అనంతరం జ్యోతిప్రజ్వలన చేసి గ్రంథ పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలకు మహారాష్ట్ర, తెలంగాణ నుంచి భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థాన్ అధ్యక్షుడు కేశవ్ రావ్ ఇంగ్లే, గౌరవ అధ్యక్షుడు వామన్‌రావ్ ఇంగ్లే, ఏఎస్ఐ ఉద్ధవ్, కమిటీ సభ్యులు దాదారావ్, గ్రామ పెద్దలు రంగారావ్, భగవంత్‌రావ్, మానిక్ రావ్, భగవాన్ పాటిల్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎడ్ల మౌళి S/o. రాజయ్య R/o. మారుతినగర్, మంచిర్యాల టౌన్ & జిల్లా గారు మార్టిగేజ్ లోను నిమిత్తము మంచిర్యాల జిల్లా మందమర్రి మం॥ క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని తిమ్మాపూర్‌లో సర్వేనెం. 387, ప్లాటు నెం. 66, (పార్టు) విస్తీర్ణం: 220 చ.గ.లలో నూతనంగా నిర్మిస్తున్న RCC గృహమును HDFC BANK LTD మంచిర్యాల బ్రాంచ్ గారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించియున్నారు. లోగడ ఎడ్ల మౌళి గారు ఇట్టి ఇంటి ప్లాటును బత్తుల రమేష్ S/o. చిన్న రాజేమల్లు R/o. కొత్తపల్లి జమ్మికుంట మం॥ కరీంనగర్ జిల్లా గారి నుండి రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 5848/2024 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు రిజిష్టర్డ్ సేలడీడ్ నెం.13914/2018 & 7390/2021 గలవి పోయినవని ఎడ్ల మౌళి గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంట్ల పై గాని లేదా తనఖా పెడుతున్న ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరాలు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో HDFC BANK LTD మంచిర్యాల బ్రాంచ్ వారు ప్రాసీడుకాగలరు.

ఇట్లు: **సాన చంద్రమోహన్**
అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్.
సెల్ :9666077777, 9141499999

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

I, SHARIEF SHEK (Old name) S/o. SHAIK KHAJA MIYA R/o. H.No. 4-6-510/203, Sundaraiah Nagar, Adilabad is here by declare that hence forth be known as **"SHAIK SHAREEF"** (New name) as per my all Related documents, Hence declared

CHANGE OF NAME

I, JAVID (Old Name) S/o. SHAIK SHAREEF R/o. H.No.4-6-510/203, Sundaraiah Nagar, Adilabad is here by declare that I shall known as **"SHAIK JAVEED"** (New name) as per my Related documents, holding Passport No. K9187635 Dt.05.04. 2013 to 04.04.2023, issued at Hyderabad, Hence declared.

PASSPORT MISSING

I, BARKAM SUMAN S/o BARKAM RAJALINGU.R/o.Vill: Ponkal,Mdl: Mamada, Dist : Nirmal, T.S. I lost my Passport bearing No: **R 3134612** While Traveling by bike From Ponkal to Mamada On 23-04-2024 if any body found Contact: **95154 71741.**

OLD AGE HOME

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

సిడాం శంభు పటేల్ 6వ వర్ధంతి



కాసిపేట : నివాళులర్పిస్తున్న నాయకులు

కాసిపేట, జూలై 20 : కాసిపేట మండలం దేవాపూర్ పంచాయతీ ఆవరణలోని కమ్యూనిటీ హాల్‌లో శనివారం ఆదివాసీ ఉద్యమ నేత, తొలి దశ ఉద్యమకారుడు స్వర్గీయ సిడాం శంభు 6వ వర్ధంతి వేడుకలను ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఆదివాసీ సమాజం, హక్కుల అమలు కోసం ఎన్నో పోరాటాలు చేసిన మహనీయుడు సిడాం శంభు అని కొనియాడారు. ఆదివాసుల అస్తిత్వం, మనుగడ కాపాడుకోవాలని గుర్తు చేసుకున్నారు. ఆదివాసీ యువత ఆయన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని, ఉద్యమాలు నడిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయక్‌పోడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి ఆడె జంగు, కాసిపేట మండల నాయక్‌పాడ్ సేవా సంఘం మండలాధ్యక్షుడు బద్ది శ్రీనివాస్, ఆదివాసీ సేన ఉపాధ్యక్షుడు పెందూర్ ప్రభాకర్, తుడుందెబ్బ మండల గౌరవాధ్యక్షుడు ఆత్రం జంగు, ఓరియంట్ సిమెంట్ కంపెనీ యూనియన్ నాయకులు తట్ర భీంరావ్, నాయక్‌పోడ్ సేవా సంఘం సాంస్కృతిక కార్యదర్శి రెడ్డి లక్ష్మణ్, అనిల్, రవి తదతరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్లలో విస్తృత తనిఖీలు

మంచిర్యాల అర్బన్, జూలై 20 : గంజాయి వినియోగించినా, రవాణా చేసినా కఠిన చర్యలు ఉంటాయని మంచిర్యాల సీఐ బన్సీలాల్ హెచ్చరించారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఏసీపీ ప్రకాశ్ పర్యవేక్షణలో శనివారం మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. మంచిర్యాల పట్టణ ఎస్ఐ, సిబ్బంది, నార్కొటిక్ ట్రైనింగ్ స్నిఫర్ డాగ్, స్పెషల్ పార్టీ సిబ్బందితో రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సిల్ సర్వీస్ కేంద్రాలు, మహారాష్ట్ర నుంచి వచ్చే ప్రయాణికులు, బోగీలను, అనుమానాస్పదంగా కనిపించే ప్రతి పార్సిల్‌ను, రవాణా బ్యాగులను, ప్రయాణికుల బ్యాగ్‌లను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు.

బెల్లంపల్లి రైల్వేస్టేషన్‌లో..

బెల్లంపల్లి, జూలై 20 : బెల్లంపల్లి రైల్వేస్టేషన్‌లో రూరల్ సీఐ అష్జలుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. నార్కోటిక్ ట్రైనింగ్ స్నిఫర్ డాగ్‌తో స్టేషన్ పరిసరాలు, అనుమానాస్పద వస్తువులు, ప్రయాణికుల లగేజీ బ్యాగులను పరిశీలించారు. స్టేషన్‌లో ఆగిన రైళ్లలో ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలోని హోటళ్లను పరిశీలించారు. ఎస్ఐలు రమేశ్, నరేశ్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ జీఆర్పీ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో తనిఖీ చేస్తున్న పోలీసులు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

దండేపల్లి, జూలై 20 : దండేపల్లి మండలం కన్నేపల్లి సదానందయ్య గుడి సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మడిపెల్లి గ్రామానికి చెందిన వొల్లాల రాజేందర్(39) మృతిచెందినట్లు ఎస్ఐ ఉదయ్‌కిరణ్ తెలిపారు. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజేందర్ తనతో కలిసి పనిచేసే పుల్లూరి నరేశ్‌తో బైక్‌పై వస్తున్నాడు. ఇదే క్రమంలో గూడెం గ్రామానికి చెందిన ఆకుల అక్షయ్ రాంగ్ రూట్లో బైక్‌పై అతివేగంగా వచ్చి ఢీ కొట్టాడు. దీంతో రాజేందర్‌కు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు లక్షెట్టిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా, పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. రాజేందర్ భార్య శారద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చెన్నూర్‌లో..

చెన్నూర్ టౌన్, జూలై 20 : చెన్నూర్-మహారాష్ట్ర వైపు వెళ్లే జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కోటపల్లి మండలం బోరంపల్లికి చెందిన యువకుడు దుర్గం కుబేర్ మృతి చెందాడు. చెన్నూర్ నుంచి బోరంపల్లికి వెళ్తుండగా, బారికేడ్లకు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు.

పోలీసుల ఆధ్వర్యంలో జాబ్ మేళా

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జూలై 20 : ఎస్పీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఆసిఫాబాద్ డీఎస్పీ పంతాటి సదయ్య శనివారం తెలిపారు. ప్రముఖ జీఎంఆర్ కంపెనీ సహకారంతో వెయ్యి మందికిపైగా ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. పదోతరగతి చదివిన అభ్యర్థులు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో బయోడేటాతో పాటు పదోతరగతి మెమో జిరాక్స్‌తో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సెలక్షన్స్ ఉంటాయని పేర్కొన్నారు.

గుట్కా పట్టివేత

జైనూర్, జూలై, 20: జైనూర్ మండలంలోని జంగాంలో శుక్రవారం సాయంత్రం టాస్క్‌ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నారు. ముందస్తు సమాచారం మేరకు జంగాం గ్రామంలోని కిరాణా షాప్‌లో గుట్కా విక్రయిస్తున్న హోర్ మహదేవ్‌ను పట్టుకొని విచారించారు. కిరాణాషాప్ యజమాని నర్సింగ్ గోదాంలో సుమారుగా 29,120 గుట్కా ప్యాకెట్లను నిల్వ చేసినట్లు తెలిపాడు. గుట్కాను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకొని జైనూర్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. టాస్క్‌ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్, ఎస్ఐ గంగన్న, పీసీలు సంజీవ్, సిబ్బంది పాల్గొన్నారు.

విధుల్లో డిప్యూటీ డీఎంహెచ్‌వో

మంచిర్యాల అర్బన్, జూలై 20 : మంచిర్యాల డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధాకర్ నాయక్ శనివారం విధుల్లో చేరారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వోగా పని చేసిన ఆయన, మంచిర్యాలకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో ఎస్ అనితకు ఆర్డర్ కాపీని అందజేశారు. బెల్లంపల్లిలో విధుల్లో చేరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఫయాజ్, సూపరింటెండెంట్ విశ్వేశ్వర్ రెడ్డి, డెమో బుక్కా వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విలేకరుల హల్‌చల్

లక్షెట్టిపేట, జూలై 20 : లక్షెట్టిపేట పట్టణంలోని బాలాజీ స్వీట్ హౌస్‌లో నకిలీ విలేకరులు వసూళ్లకు పాల్పడిన ఘటన శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. ఇద్దరు వ్యక్తులు స్వీట్‌హౌస్ యజమానిని రూ.5 వేలు డిమాండ్ చేశారు. లేకపోతే సమోసాలు, స్వీట్స్ నాసిరకం అంటూ వార్తలు రాస్తామని, బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ క్రమంలో దుకాణా యజమాని తనకు తెలిసిన విలేకరులకు ఫోన్ చేశాడు. గమనించిన ఆ ఇద్దరూ అక్కడి నుంచి వెళ్లిపోయే ప్రయత్నం చేశారు. అప్పటి వరకు అదే స్వీట్‌హౌస్‌లో సుమారు రూ.350 వరకు స్వీట్స్‌తో పాటు, ఇతర తినుబండారాలు తిన్నారు. డబ్బు ఇవ్వాలంటూ యజమాని ఎదురుతిరగడంతో వారి వద్ద ఉన్న రూ.150 కౌంటర్‌పై పెట్టి పారిపోయారు. షాపులో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా సేకరించిన ఫొటోలు సోషల్ మీడియాలో ప్రచారమవగా, విషయం తెలుసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నట్లు సమాచారం.

పీఆర్టీయూతోనే సమస్యల పరిష్కారం



సభ్యత్వాన్ని అందచేస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టె శంకర్

కోటపల్లి, జూలై 20 : పీఆర్టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం సాధ్యమని ఆ యూనియన్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టె శంకర్ అన్నారు. సభ్యత్వ నమోదు పక్షోత్సవాల సందర్భంగా కోటపల్లి మండల కేంద్రంలో పీఆర్టీయూటీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. 317 జీవో బాధితులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వంపై ఒత్